

నారా లోకేష్‌తో 'కోటంరెడ్డి '

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా వేంపాడు క్యాంప్ కార్యాలయంలోని లోకేష్‌ను నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కలిశారు. కొద్ది సేవు రాజకీయ విషయాలపై మాట్లాడుకున్నారు. మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. సోమవారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజవర్గ పరిధిలో పడారుపల్లిలో గంగమ్మ తల్లి బోనాలు పండుగలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పై కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మేకల మధు, ఎన్.శ్రీనివాసులు, చిన్న మల్లికార్జున, వెంకటేశ్వర్లు, మహేష్, బాబుజి,రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌తో ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

స్వర్ణాల 'జనజాతర'..!

రొట్టెల పండుగ సోమవారం జనజాతరను తలపించింది. మూడో రోజులు భక్తులతో బారాషాహిద్ దర్గా, స్వర్ణాల చెరువు కిటకిటలాడింది. ఎపితోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకతోపాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చారు. రాజకీయ నేతల సందడి కనిపించింది. వైసిపి, టిడిపి, జనసేన పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలొచ్చారు. తమ నేత ముఖ్యమంత్రి కావాలంటే, తమ నేత కావాలంటు రొట్టెలు పట్టుకున్నారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికారలు సమన్వయంతో పనిచేయడంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూశారు.

- మూడోరోజు అదే జోరు
- జగన్ మళ్లీ సింఎం కావాలని రొట్టెపట్టిన 'కాకాణి'
- ట్రాఫిక్ వలయంలో నెల్లూరు
- కాలినడకన వెళ్లిన కలెక్టర్
- అధికారుల ఏర్పాట్లపై సంతృప్తి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర, దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు మూడో రోజు రొట్టెల పండుగకు తరలొచ్చారు. కోర్కెల తీర్చే రొట్టెల కోసం జనం ఎగబడ్డారు. జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రొట్టే పట్టుకున్నారు. చంద్రబాబునాయుడు సిఎం కావాలని కోరుతూ టిడిపి నేత కోటంరెడ్డి గిరధర్‌రెడ్డి రొట్టే పట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని వైసిపి నేత మనుక్రాంత్‌రెడ్డి తన అనుచరులతో వచ్చి రొట్టెను వచ్చిపట్టుకున్నారు. ఒకే సిఎం పదవికి మూడు రాజకీయపార్టీల నేతలు రొట్టెలు పట్టుకోవడంతో ఎవరి కోరిక తీరుతోందో చూడాలని భక్తులు గుసగుసలాడుకున్నారు.దర్గాను సందర్శించుకోడానికి మూడు , నాలుగు గంటలు పడుతోంది. మత సామరస్యానికి ప్రతీకగా జరిగే బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగను దేశ విదేశాలనుంచి వచ్చే భక్తుల మనోభావాలకు అనుగుణంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతో పవిత్రమైన, అత్యంత ప్రాధాన్యత గల నెల్లూరు బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ ను అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఘనంగా, వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. రెండు రోజులుగా లక్షలాది భక్తులు విచ్చేసి దర్గా దర్శనం చేసుకుని, స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్చుకుంటూ క్షేమంగా తిరిగి వెళుతున్నారంటే అధికారులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలు కారణమన్నారు. నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌తో వైసిపి సంపూర్ణ విజయం సాధించాలని రొట్టెను పట్టుకున్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా అతి ముఖ్యమైన రొట్టెల పండుగకు లక్షలాదిగా విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ పేర్కొన్నారు. ఎక్కువ సంఖ్యలో హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించామన్నారు. కోవిడ్ భయానక పరిస్థితులనంతరం జరుగుతున్న రొట్టెల పండుగకు లక్షలాది భక్తులు విచ్చేస్తారని, అందుకనుగుణంగా వివిధ శాఖలను సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తామన్నారు. దర్గా దర్శనం చేసుకునే భక్తులకు, ఘాట్లలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షిత వాతావరణం కల్పించామ న్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోనంకి కుర్మనాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి నిర్మలా దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు

కాలినడకన దర్గాలో తిరుగుతోన్న కలెక్టర్ హరినారాయణన్

తమ నేత సింఎం కావాలంటూ రొట్టె వదులుతున్న మంత్రి కాకాణి, ఎంపి ఆదాల

కాలినడకన కలెక్టర్ ..!

రొట్టెల పండుగ సందర్భంగా భక్తులు తాకిడి ఎక్కువ కావడంతో వారికి ఇబ్బంది కలుగకుండా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తమ బంగ్లా నుంచి దర్గా వరకు నడిచి వెళ్లారు. అక్కడక్కడా ఏర్పాట్లు పరిశీలిస్తూ, భక్తులను పలకరిస్తూ ముందుకు సాగారు. సాధారణ భక్తుల వలే ఆయన స్వర్ణాల చెరువు, దర్గా ప్రాంతాల్లో పర్యటించారు. చిన్న పాటి రాజకీయ నేతలు, ఇతర అధికారులు తమ వాహనాల్లో అధికార దర్పంతో భక్తులకు ఇబ్బంది కల్గిస్తు వెళుతుండగా జిల్లా ఉన్నతాధికారి సాధరణ వ్యక్తిలా తిరగడం అందరినీ ఆశ్చర్య పరిచింది.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్

మాట్లాడుతున్న బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి ఎన్‌జిఓ అసోసియేషన్ 21వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 21,22 తేదీల్లో రెండు రోజుల పాటు విజయవాడలో జరుగుతాయని, ఈ మహాసభలకు జిల్లా నుంచి ఎన్‌జిఒలు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. పెంచలరావు, నాయుడు వెంకటస్వామి కోరారు. సోమవారం నగరంలోని ఎన్‌జిఒ భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.శివారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశం అనంతరం ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు విలేకర్లతో మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ 21వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ప్రతి ఉద్యోగి ఈ సభలకు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన అన్ని ఆర్థిక పరమైన ఆర్థికేతర సమస్యలను ఈ మహాసభల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా మన్నారు. ఈ మహాసభలకు సిఎం ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి మాట్లాడుతూ మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి రంగారావు, రాష్ట్ర కార్యదర్శి కష్ణా రెడ్డి జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు నంది మండలం ఆంజనేయవర్మ, కార్య నిర్వహణాధికారి గాదిరాజు రామకష్ణ, ఉపా ధ్యక్షులు ఈ కరుణమ్మ,ఎస్ శ్రీధర్, ఎన్ మధు, కష్ణ కుమార్, కష్ణంరాజు, సంయుక్త కార్యదర్శులు ఎన్. గిరిధర్ ,ఈ విజయ్ కుమార్, కె రాజేంద్రప్రసాద్, యల్. పెంచలయ్య,జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి జి సువర్ణ ,రాష్ట్ర వైస్ చైర్మన్ స్వర్ణలత, జిల్లా చైర్ పర్సన్ ,కన్వీనర్లు యు చిన్నమ్మ, శారద ,నగర అధ్యక్షులు చిలక రామకష్ణారెడ్డి, కార్యదర్శి మార్కండేయులు ఉన్నారు.

భ.ని.కా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. సోమవారం వేదాయపాళెం ప్రాంతంలోని మన్సూర్ భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశానికి మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్న పోరాటాలు, సాధించిన విజయాలను వివరించారు. అనంతరం కరెంట్ ఆఫీస్ సెంటర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా రవీంద్ర. ఎస్. కంద.మనీ ఎన్నికయ్యారు సిఐటి యు రూరల్ కార్యదర్శి కుమార్ భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్. ఖలీల్. మనీ. నరసారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు

ఫిట్టింగ్ మోటార్ వాహనాలు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమంపై ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారనిమండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య పేర్కొన్నారు. ఎపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విభిన్న ప్రతిభావంతుల, శారీరిక వైకల్యం చెందినటువంటి వికలాంగులకు ఉచితంగా ఫిట్టింగ్ మోటార్ వాహనాలను సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఇటీవల కందుకూరులో ఫిట్టింగ్ మోటార్ వాహనాలను అందజేశారన్నారు. మిగిలిన వారికి ఇక్కడ అందించినట్లు తెలిపారు. వాహనాలు ఇవ్వడం ద్వారా తమకు ఎంతో చేయూతనిచ్చారని లబ్ధిదారులు ఎంఎల్‌ఎ మాహీధర్‌రెడ్డి, ఎంపిపి పెన్నా కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిడిఒ శేషుబాబు,కార్యలయ సూపరిండెంట్ కట్టా శ్రీనివాసులు ఉన్నారు.

మోటారు వాహనం అందజేస్తున్న ఎంపిపి పెన్నా కృష్ణయ్య

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు :మండలంలోని శాంతి నగర్‌లో విజయ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ తురక విజయ కుమారి ఆధ్వర్యంలో 50 మంది భజన బందం భక్తులకు పులిహార పొట్లాలు ఆదివారం రాత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ విజయ కుమారి మాట్లాడుతూ తమ విజయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సహాయం చేయటం, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వద్ధులకు, వికలాంగులకు, మహిళలకు,చిన్న పిల్లల చదువుకు సహాయ సహకారాలు అందిస్తామని విజయ కుమారి తెలిపారు. తురక పథ్వీ తేజ్ , గ్రామ వాలంటీర్లు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి-కందుకూరు : ఎపి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా, మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాసా ఆదేశాల మేరకు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 'హర్ దిల్ మే వైఎస్ఆర్– హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమం సోమవారం మండలంలోని శామీర్ పాలెం లిమక్కా మదీనా నూర్ మసీదులో జరిగింది. స్థానిక మసీదు వద్ద నెలకొన్న సమస్యలను నమోదు చేశారు. జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు సందని బాషా మాట్లాడుతూ మైనారి టీల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. వైసిపి పట్టణ యువ నాయకులు రహీం ,బాబు, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సౌత్ ఆములూరులో ఫ్లెక్సీల వివాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరు పంచాయతీలో టిడిపి, వైసిపిల మధ్య ఫ్లెక్సీల వార్ నెలకొంది. ఆ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ప్రకటించిన వాగ్దానాలతో కూడిన ఫ్లెక్సీని అదే గ్రామానికి చెందిన మల్లిఖార్జున్ ఏర్పాటు చేశాడు. స్థానిక వైసిపి నాయకులు వ్య వసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫోటోతో ఓ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. వైసిపి ఫ్లెక్సీని అదే గ్రామానికి చెందిన మల్లిఖార్జున్, మరో ఇద్దరు చింపి వేశారని పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు వారిని అదుపు లోకి తీసుకొని, విడిచి పెట్టారు. తాము ఏ ఫ్లెక్సీ చించలేదని టిడిపి నేతల వా దన. ఈ నేపథ్యంలో ఈ వివా దం వైసిపి, టిడిపిల మధ్య పెద్దదిగా మారింది. పోలీ సులు అదుపులో ఉన్న తమ కార్యకర్తల కోసం టి డిపి శ్రేణులు భారీ ఎత్తున పో లీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ పోలీస్టేషన్‌లో ఎస్ఐ జంపాని కుమార్ లే కపోవడంతో టిడిపి శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐ అధికార వైసీ పీ నేతల పక్షపాతిగా వ్యవహా రిస్తున్నారని టిడిపి నేతలు విమర్శించారు. టిడిపి రా ష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి ము త్యాల శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ కమిటీ నేత కొన తం రఘుబాబు, దేశం నేతలు కామిరెడ్డి శ్రీనివాసులు, రెడ్డి, చావా కోటయ్య నాయుడు ఉన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

'స్పందన'లో 12 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి వివిధ సమస్యలపై 12 అర్జీలు వచ్చాయని ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ బి శ్రీరామ్‌మూర్తి తెలిపారు. సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగే డయల్ యువర్ కమిషనర్ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ట'మోత'..కేజీ రూ.250..!

కూరగాయలతో గృహిణుల కష్టాలు - నిత్యావసర ధరలతో సతమతం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నిత్యావసర, కూరగాయల ధరలతో జనం సతమతమవుతున్నారు. సోమవారం టమోట ధరలు చూసి జనం గగ్గోలు పెట్టారు. ఒకేసారి కేజీ రూ.250కి పెరిగింది. ఆదివారం రూ.200 ఉండగా ఒక్కసారి కేజీపై రూ.50 పెరిగింది. నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి మార్కెట్‌లో రూ.200 ఉండగా, ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు తోపాటు అన్ని కేంద్రాల్లో రూ.250 పలికింది. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. టమోట కేజీ రూ.400 వెళ్లినా ఆశ్చర్య పోనవసరంలేదని తెలుస్తోంది. దేశవ్యాపితంగా వర్షాలు, వరదలు కారణంగా టమోట పంట దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. మదనపల్లి నుంచి జిల్లాకు టమోట రవాణా చేస్తారు. ఇదే కాకుండా ఇతర కూరగాయల ధరలు భారీగా పెరిగిపోయాయి. కూరగాయలు ధరలు కేజీ రూ.100 తక్కువ దొరకడం లేదు. అల్లం, పచ్చిమిరపతోపాటు అన్ని ధరలు పెరిగాయి. ఇదే సమయంలో మాంసాహార ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. చికెన్ కేజీ రూ.230కి పడిపోయింది.కొద్ది రోజుల వరకు చికెన్ రూ. 330 వరకు చేరింది. కూరగాయల ధరలు భరించలేక జనం చికెన్ తీసుకెళు తున్నారు. టమోట లేని కూరలను ప్రయత్నాలు చేస్తున్నారు. గోంగూర, ఇతర కూరలకు అలవాటు పడుతు న్నారు. టమోట ధరలతో క్రరీస్ పాయింట్‌లో భారీగా ధరలు పెరిగి పోయాయి. ఈ పరిస్థితి ఎప్పటి వరకు వరకు ఉంటుందో అర్థం కావడం లేదు. ఇంట్లోని ఆడవారి టమోటాను చూసి భయపడి పోతున్నారు. ప్రభుత్వం టమోటా ధరల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ప్రశాంతంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు :రొట్టెల పండుగలో ప్రధానమైన బారాషాహిద్ దర్గా వద్ద జరిగే గంధమహోత్సవం ఆదివారం అర్ధరాత్రి అనంతరం ప్రశాంత వాతవారణంలో నిర్వహించారు. ఈ గంధమహోత్సవానికి ఎటువంటి అవాంతరాలు కలుగకుండా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పర్యవేక్షించారు. ప్రధాన దర్గాలోపల బారాషహీదులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సంప్రదాయ రీతిలో గంధ మహెూత్సవం నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు. స్థానిక కోటమిట్టలోని అమీనియా మసీదులో మతపెద్దలు 12 బిందెలలో సంప్రదాయ బద్ధంగా గంధం కలిపారు. అనంతరం పూలరథంపై ఆ బిందెలను పెట్టుకుని కోట మిట్ట, పాత జడ్పీ ఆఫీసు, నెహ్రూబొమ్మ, కేవీఆర్ పెట్రోలు బంకుల మీదుగా ఊరేగింపుగా బారాషహీద్ దర్గాలోని ఈద్గాకు తీసుకొచ్చారు. అక్కడ గంధం బిందెలకు ప్రత్యేక పూజలతో పాటు బారాషహీద్ల వీరత్వం, మహత్యంపై ఫకీర్లు గానం చేస్తూ సాహస కత్యాలను ప్రదర్శించారు. గంధమ హోత్సవంలో ఎటువంటి ఘటనలకు చోటు లేకుండా పటిష్టమైప పోలీసు బంధోబస్తు నడుమ ఎస్పి డాక్టర్ కె. తిరుమలేశ్వరరెడ్డి, ఆర్.డిఒ మలోల, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు పాల్గొని పర్యవేక్షించారు.

స్వర్ణాల చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్

యాత్రికులసౌకర్యార్థం ఏర్పాట్లు : మేయర్

బారా సాహిద్ దర్గా వద్ద రొట్టెల పండుగకు వస్తున్న లక్షలాది మంది భక్తుల అవసరాలకు తగిన రీతిలో అన్ని ఏర్పాట్లను కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిద్ధం చేశామని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేసారు. దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ నిర్వహణను మేయర్ సోమవారం పరిశీలించి నగరపాలక సంస్థ అందిస్తున్న సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన బారా షహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు దర్గా ప్రాంగణం, రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీర ప్రాంతంలో అన్ని వసతులను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్, కమిషనర్ పర్యవేక్షణ

రొట్టెల పండుగకు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులకు అందుతున్న సౌకర్యాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ లు సోమవారం పర్యవేక్షించారు. ఐదు రోజుల పాటు జరగనున్న పండుగకు పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు దర్గా ప్రాంగణం, రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీర ప్రాంతంలో అన్ని వసతులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్వర్ణాల తీరంలో రొట్టెలు మార్చుకునే ప్రాంతమంతా అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

లే అవుట్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం..

తోటపల్లిగూడూరు :మండలం వరిగొండ పంచాయతీ పరిధిలో లే అవుట్ ఏర్పాటు చేసిన పో ర్టు సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకొంటామని ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి తెలిపారు. ఆ లే అవుట్ లో పబ్లిక్ పర్పస్ కింద విడిచి పెట్టిన భూమిని కొందరు విక్రయాలు చేస్తున్నారు. దీంతో 'పబ్లిక్ స్థలాలు ఆక్రమణ.. పొజిషన్ సర్టిఫికెట్లు పొంది విక్రయాలు.. పట్టించుకోని అధికారులు" అ నే శీర్షికతో ఈ నెల 30న "ప్రజాశక్తి"లో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి స్పందించారు. పోర్టుసిటి రియల్ ఎస్టేట్ లే అవుట్ యాజమా న్యం 10 శాతం భూమిని పంచాయతీకి రిజిస్టర్ చేయలేద న్నారు. పంచాయతీకి రిజిస్టర్ చేయాల్సిన భూమి ప్రస్తుతం అక్రమణకు గురౌతున్నట్లు తన దష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ మేరకు పోర్టుసిటీ లే అవుట్ యాజమాన్యంపై చట్టబద్ధంగా చర్యలు తీసుకొంటామని ఇఒపిఆర్‌డి తెలిపారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు :దేశంలో వలంటీర్ వ్యవస్థ కలిగిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బత్తులపల్లి, నేదురుపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్ర భవనం, సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రానికి పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగాయని, ఎన్నికలకు ముందు అనేక రకాలైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని.. అయితే ఇచ్చిన హామీలను అమలు చేసేరకమంలో ముందుకెళ్లలేని పరిస్థితి ఉందన్నారు.మనం ముందుకెళ్లడానికి కారణం ఇక్కడనున్న వలంటీర్ వ్యవస్థ అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చేపట్టిన అభివద్ధి పనుల కంటే తాను తక్కువ చేసినట్టు నిరూపిస్తే తాను 2024 ఎన్నికల్లో పోటీ చేయనని సోమిరెడ్డికి ఆయన చాలెంజ్ విసిరారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, తాసిల్దార్ వీర వసంత కుమార్,ఎంపీడీవో నగేష్ కుమారి, మండల వివిధ శాఖల అధికారులు, మండల వైకాపా నాయకులు జి. గోపాల్ రెడ్డి, బచ్చల సురేష్ కుమార్ రెడ్డి ,ఉడతా రమేష్, బొడ్డు నరసింహులు నాయుడు ఉన్నారు.

పూరేటిపల్లిలో అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లూరు : మండంలోని పూరేటిపల్లిలో స్థానిక ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం సోమవార జరిగింది. మొహర్రం వేడుకలు ముగింపు సందర్భంగా ఈ అన్నదానం నిర్వహించారు. ఎస్ కే రంతుల్లా గ్రామస్తులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

నెల్లూరు :కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి ఎం పి) ఆధ్వర్యంలో ఏలూరు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఏలూరు బాలమ్మ, నాగార్జున, సహనశ్రీ సౌజన్యంతో సోమవారం పాత మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలోని నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రంలో అన్నదానంనిర్వహించారు. పి.ఎం.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం జరుగుతున్న విషయం విధితమే. అమ్మవారి విగ్రహ ప్రతిష్టకార్యక్రమం సెప్టెంబర్ 7న జరగనుంది. ఈ నేపథ్యంలో భక్తులు తాము విరాళాలు అందజేస్తున్నారు. సోమ వారం అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి కనిగిచెర్ల వెంకటేశ్వర రావు భార్య విజయలక్ష్మి రూ 6251లు, కనిగిచెర్ల శ్రీనివాసరావు భార్య వెంకట గీతా నాగలక్ష్మి ఒక గ్రాము బంగారానికి గానూ రూ 6251లు, కీ"శే ఆకుమళ్ళ మల్లికార్జునరావు భార్య నాగరత్నం, కుమారులు ఒక గ్రాము బంగారానికి గాను రూ 6,251, ఆలయ నిర్మాణానికి డోగిపర్తి సుబ్బారావు భార్యసుజాత కుమారి రూ 1116 విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజే శారు. ఆలయ కమిటీ సభ్యులు మాదాల మాల్యాద్రి, ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ వెంకట కేశవరావు, కెబాలకోటేశ్వరరావు ఉన్నారు.

మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు వినతిపత్రం అందజేశారు. వర్షాలు కారణంగా మంచినీరు కలుషితం అవుతుందని, కొన్ని ప్రాంతాలలో నీటిలో పురుగులు, చిలుము వాసన వస్తుందని తెలిపారు. సమ్మర్ స్టోరేజీతోపాటు పట్టణంలోని వాటర్ ట్యాంకుల న్నింటినీ శుభ్రం చేయాలని కోరారు. వర్షాలు కారణంగా సైడ్ కాలవల్లో చెత్తాచెదారం పేరుకొని పోయిందని తొలగించేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. దోమల నివారణ కార్యక్రమం చేపట్టాల న్నారు. సీజన్లో వ్యాధులు వ్యాపిం చకుండా చర్యలు చేప ట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ఏ గౌస్ ఎస్. కె మున్వర్ సుల్తానా ఎం ప్రసాద్ పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

న్యాయవాదులకు రక్షణచట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని జిల్లా ఎస్సి అండ్ ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు న్యాయవాది ఐ.సాయి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రకాశం జిల్లాలో న్యాయవాది రాయసం విరల్ బాబు గారిని కిడ్నాప్ చేసి దారుణంగా హతమార్చారన్నారు. సదరు దారుణానికి పాల్పడిన వారిని ఆ నిందితులను తొందరగా పట్టుకుని, కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన న్యాయ వాదులకు వెంటనే ప్రభుత్వం రూ.10లక్షలు డెత్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొత్తూరు గ్రామ టిడిపి నేత గ్రామపంచాయితీ ఎన్నికల్లో పట్టు సాధించి సర్పంచిగా తన అభ్యర్థి ఈగ విజయమ్మను గెలిపించుకున్న భీమవరపు వెంకట కృష్ణారెడ్డి అలియాస్ అబ్బిరెడ్డి సోమవారం అధిక సంఖ్యలో తన అనుచరులతో కలిసి భారీఎత్తున ఎంపిపి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ మేరకు ఎంపిపి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటకృష్ణారెడ్డి తనకు మంచి మిత్రుడని కొన్ని కారణాలతో ఇటీవల దూరంగా ఉన్న ప్రస్తుతం వైసిపి విధానాలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన సామర్థ్యం చూసి పార్టీలోకి రావడం శుభ పరిణామమన్నారు. కొత్తూరులో ఉన్న అందరూ నేతలు తనకు ఆప్త మిత్రులని గ్రూపులకతీతంగా అందరు కలిసిమెలిసి జగన్మోహన్రెడ్డి సారథ్యంలో పనిచేసే వైసిపి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, స్థానిక నేత గుడుపాటి సురేష్ రెడ్డి, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బల్లిపాటి నరేందర్ రెడ్డి, జెడ్పి వైస్చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, వాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణ నివాసులు, సంయుక్త సేవా సంస్థ సభ్యులైన కె శ్రీనివాసరావు, ఢిల్లీలో నివాసం ఉంటున్న కె.కనకారావు వారి తండ్రి కె.రాములు జ్ఞాపకార్థం సోమవారం వెంగళరావు నగర్లో సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో నిరుపేదలకు అన్నదానం చేసి దుప్పట్లు, టవల్స్ అందజేశారు. అలాగే వారి తండ్రి జ్ఞాపకార్థంగా సంస్థ కార్యాలయానికి అవసరమైన రెండు భోజనం టేబుల్స్ను వితరణ చేశారు. కార్యక్రమంలో దాతలు కె.శ్రీనివాసరావు – ఎస్ని లలిత దంపతులు, దాత కుటుంబ సభ్యులు సైలా, సంయుక్త సేవాసంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్ఎస్వి ప్రసాద్రావు, ఎమ్.అజిత్ బాబు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు తగవు

ప్రజాశక్తి-కావలి : కావలి పాతూరుకు చెందిన ఎసికె జమీల తమపై చేసిన ఆరోపణలు అసత్యమని ఆమె సోదరుడు ఎసికె.నజీబ్జాన్ మరియు హజరత్ బాబు పేర్కొన్నారు. సోమవారం వారు స్థానిక జర్నలిస్ట్ క్లబ్లో ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం తమ కుటుంబానికి చెందిన తల్లి బంధువులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలు ఆరోపణలు చేసింది నిజం కాదన్నారు. ఇందుకు వాస్తవాలు వెల్లడించేందుకు క్లబ్ ఆశ్రయించి వాస్తవాలను వెల్లడిస్తున్నామని తెలిపారు. అవాస్తవాలు చేస్తూ, అసత్యఆరోపణలు మాటలు మాట్లాడుతుంటున్నారు. జమీలకు గాయపరచడం గాని దాడి పాల్పడడం కాని చేయలేదన్నారు. ఆమె తమపై పలుమార్లు పోలీస్ స్టేషన్కు వెళ్లి అవాస్తవాలు ఫిర్యాదు చేసిందన్నారు.

గరుడసేవ మహోత్సవం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి గరుడ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా బల్లి కృష్ణమూర్తి, భార్య సంధ్య వ్యవహరిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి, కార్య నిర్వహణ అధికారి ఆరవ రాధాకృష్ణ తెలిపారు. శ్రీవారి పౌర్ణమి గరుడ సేవ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి టిడిపి పెద్దపీట

ప్రజాశక్తి-ఉదయగిరి : మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయడం టిడిపి విధానమని మహాశక్తి ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొండాయపాలెం పంచాయతీలోని గంగినేనిపల్లి, గంగిరెడ్డిపల్లి, మాసాయిపేట, వెంకట్రావుపల్లి, వీరారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు ప్రత్యేకమైన పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి కలిదేల జ్యోతి, పార్లమెంట్ మహిళానేతలు నూతలపాటి, జయలక్ష్మి, ఆవులు ఆశా, నాదెండ్ల శాంతి, పావులూరి అశ్వమ్మ, నాయకులు జయ్యన్న, ఓబులరెడ్డి, గడ్డం నాయుడు, శివకృష్ణ, మధు, హరీష్ పాల్గొన్నారు.

ఘనంగా రొట్టెల పండుగ

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక పెద్ద చెరువులో సోమవారం రొట్టెల పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంతోపాటు మండలంలోని దాసరపల్లి, గండిపాళెం, మాసాయిపేట తదితర గ్రామాలకు చెందిన హిందూ-ముస్లిం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రొట్టెలు మార్చుకున్నారు. వివాహం, ఉద్యోగం, ఆరోగ్య రొట్టెలు గిరాకీ ఏర్పడింది. అనంతరం పత్తర్ ఖబర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా చెరువులో నీరు లేకపోవడంతో అధికారులు ట్యాంకర్లతో నీరు తీసుకువచ్చి గుంతల్లో నింపడంతో భక్తులు రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

ధాన్యం ఎగుమతుల నిషేధాన్ని ఉపసంహరించుకోండి

ప్రజాశక్తి-కొడవలూరు : ధాన్యం ఎగుమతుల నిషేధాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ ఎంఎల్ఏ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. నార్త్ రాజుపాలెంలోని పిఎసిఎస్ కళ్యాణ మండపంలో కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఎగుమతులపై నిషేధం ప్రకటించి మళ్లీ రైతులను కన్నీరు పెట్టిస్తోందని కార్యక్రమం చేయటోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ధాన్యం ఎగుమతుల నిషేధాన్ని రద్దు చేసే చర్యలు తీసుకోవాలన్నారు. మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, ఎంపిటిసి గరికపాటి రాజేంద్రకుమార్, చెముకుల కృష్ణచైతన్య, పోలంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, నాశం ప్రసాద్, సతీష్ రెడ్డి, చక్కా మదన్ మోహన్, చెముకుల వెంకయ్య తదితరులున్నారు.

పాముకాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి-కొండాపురం : పాముకాటుతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని తూర్పు ఎర్రబెల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. బందారు రాగమ్మ (45) అనే మహిళ చింతల దేవి ప్రాజెక్ట్ లెంపర్ వర్కర్గా పనిచేస్తుంది. అయితే ఆదివారం ఇంటి వద్ద పాముకాటు వేయడంతో చికిత్స పొందుతూ మరణించింది. రాగమ్మ మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలు కుటుంబాన్ని పలువురు చింతల దేవి కామధేను ప్రాజెక్ట్ సిబ్బంది పరామర్శించారు. ఇటీవల ఉండగా పాము కాటు వేసి రాగమ్మ మరణించిన విషయాన్ని టిడిపి నాయకులు కర్రి ట్రస్ట్ వ్యవస్థాపకుడు కర్రి సురేష్ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆయన మృతురాలి కుటుంబానికి తమ ట్రస్ట్ ద్వారా రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. మేదేపల్లి శ్రీకాంత్, వెలుగోటి కొండయ్య, చేజర్ల నవీన్, మండల కోఆర్ని, మండల కోశాధ్యక్షుడు, అజ్మలా పాల్గొన్నారు.

నవోదయ కోచింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు సోమవారం నవోదయ ఎంట్రన్స్ 2024 కోచింగ్ ప్రారంభించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఇటీవల పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు పదవ తరగతి విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ మెటీరియల్ అందజేసిన ఐఎఫ్ఎస్ ఉపాధ్యాయులు కె.వి.రత్నం చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి, బోడబండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్.ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి దేవి, ప్రశాంతి కుమార్ పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన 'స్పందన' కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు తన కుమారుడి జన్మదిన సందర్భంగా ఎపిఎస్ ఆర్టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు స్వయం ఆహారంతో భోజన పొట్లాలు, మజ్జిగ, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి తమసమస్యలు పరిష్కారానికి ఆర్డీఓ కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు ఆకలి తీర్చడం సంతృప్తి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో తన సహచరుల కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో ఆర్టిసి కార్మిక నాయకులు ఎస్.కె.మాబుసుభాన్, కె.రమణయ్య, రెడ్క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ బాధితులకు మద్దతుగా ర్యాలీ

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మణిపూర్లో కుకీలపై జరిగే హత్యాచారాలను ఖండిస్తూ బాధితులకు అండగా ప్రతిఒక్కరూ నిలవాలని ఆత్మకూరు పట్టణంలో ప్రజా సమైక్య ఆధ్వర్యంలో ఆర్టిసి బస్టాండ్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో న్యాయవాదులు ప్రజా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, సిపిఎం, సిపిఐ, బిఎస్పి, కాంగ్రెస్, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని తొలత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా సమైక్య ఆధ్వర్యంలో న్యాయవాది శేషారెడ్డి మాట్లాడుతూ విశాలమైన భారతదేశంలో అన్ని కులాలు అన్ని మతాలకు చెందిన వారు అన్ని ప్రాంతాల వాళ్లు అన్ని భాషల వాళ్లు కలిసి మెలిసి జీవించాలన్నారు. ఒక జాతిగా ఒక దేశంగా ఉంటామని ప్రమాణం చేసి ఈ దేశాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అనంతరం ఒకరినొకరు గౌరవించుకుంటా మని తెలిపారు. ఒకరి మనోభావాలను ఇబ్బంది పెట్టమని పేర్కొన్నారు. అన్ని మతాలను కులాలను గౌరవిస్తామని చెప్పుకున్నామన్నారు. అలాంటి భారత దేశంలో మనమందరం ఉన్నా మని తెలిపారు. ఇది ఒక గొప్ప దేశం అని అందులో గొప్ప రాజ్యాంగం ఉందని, అలాంటి భారత దేశంలో విష పురుగులు చేరి ఈ రాజ్యం గొప్పతనాన్ని, మంచితనాన్ని హరిస్తున్నాయ న్నారు. ఈ రాజ్యం ఇప్పటివరకు అనుసరిం చిన విధానాన్ని కాలరాసి మతవిద్వేషాలు రెచ్చగొట్టి కొంతమంది స్వార్థపరులు వాళ్ల ప్రయోజనాల కోసం దేశ ప్రజలను బలి చేస్తున్నారన్నారు. మణిపూర్లో కొండలపై అనేక విలువైన ఖనిజ సంపద, అదేవిధంగా సిమెంట్ తయారు చేసే దానికి సున్నపురాయి విస్తారంగా ఉందన్నారు. ఆ కొండలపై నివసించే గిరిజనులను తరిమేసి పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు గత కొద్దికాలంగా కుట్ర జరుగుతుందని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా మణిపూర్ ప్రజల మధ్య ఆ రాష్ట్ర ప్రభుత్వం మతకల్లోలాలు సృష్టించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారం ఒక దారుణమైన మారణకాండకు శ్రీకారం చుట్టిందని విమర్శించారు. అందులో భాగంగానే ఇటీవల కాలంలో అక్కడ ఉద్దేశపూర్వకంగా మేథీలైన బీసీలను ఎస్టిలుగా మార్చమని అక్కడ ఉన్న ప్రభుత్వం చెప్పిందని, దానికి అనుగుణంగా హైకోర్టులో ఇచ్చేందుకు తీర్మానం చేయించారన్నారు. మేథీలను కూడా గిరిజనులుగా మారిస్తే అన్యాయం అయిపోతామనే ఉద్దేశంతో గిరిజనులు తమకు ఇది తగదని నిరసన ప్రదర్శన చేశారన్నారు. వారిపై అనేక రకాలుగా దాడులు చేసి ఇబ్బందులు గురిచేశారన్నారు. అక్కడ ఉన్న కుకీ గ్రామం వద్ద దాడులు చేస్తే భయభ్రాంతులకు గురై పారిపోయే వారిని అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేశారన్నారు. ముగ్గురు స్త్రీలను చాలా రకాలుగా ఇబ్బందులు గురిచేసి నగ్నంగా కొన్ని కిలోమీటర్లు ప్రదర్శన చేయించారని తెలిపారు. వాళ్లపై అసభ్యంగా ప్రవర్తించారన్నారు. అత్యాచారం చేసి వాళ్లపై తీవ్రమైన దాడులకు పాల్పడ్డారని తెలిపారు. అలా సుమారు 152 మందిని గిరిజనులను చంపారని తెలిపారు. ఆ మేరకు మణిపూర్ గిరిజనులను కాపాడాలనే ఉద్దేశంతో వారికి మద్దతుగా భారీ ప్రదర్శన చేశామని తెలిపారు. కార్యక్రమంలో లక్కు కృష్ణ ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, ఆవాజ్ జిల్లా నాయకులు యస్దాని, బిఎస్పి నాయకులు నందా ఓబులేసు, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు వన్నం నాగరాజు, న్యాయవాదులు, కౌన్సిలర్ సురా భాస్కర్రెడ్డి, బిఎస్పి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్ : మణిపూర్లో జరుగుతున్న విధ్వంస దాడులకు నిరసనగా కావలి పట్టణం శాంతినగర్లో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఇటీవల మణిపూర్లో కుకీ తెగపై జరుగుతున్న దాడులను సిపిఎం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మణిపూర్లో కుకీ తెగలకు చెందిన క్రిష్టియన్ల, చర్చిలపై దాడులు చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారని తెలిపారు. ముగ్గురు మహిళలను నగ్నంగా వీధులలో తిప్పుతూ ఒక మహిళపై సామూహిక అత్యాచారం పాల్పడడాన్ని చూస్తుంటే భారత ప్రజలు తలదించుకునే విధంగా ఉందన్నారు. అక్కడ విధ్వంస దాడులు జరుగుతున్న అక్కడి బిజెపి ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆపేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తెగల మధ్య చిచ్చు పెట్టి పెద్దన్న పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానమంత్రి మణిపూర్లో జరుగుతున్న సంఘటనను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని కులాలు, మతాలు, మధ్య చిచ్చు పెట్టి దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని ఇటీవల కాలంలో వెనుకబడిన కులాలపై దాడులు ఎక్కువ అవుతున్నాయని విమర్శించారు. మణిపూర్లో జరుగుతున్న దాడులపై అఘాయిత్యాలపై పోరాటాలు కొనసాగించి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి తిరుపాలు, శాఖ కార్యదర్శి వై.కృష్ణమోహన్, వి.బాబురావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, ఆదిత్యరామ్, మహిళా నాయకులు వై.ఉష, పి.రమణమ్మ, మహిళలు పాల్గొన్నారు.

ఎసిబి వలలో విఆర్ఓ

- బర్త్ సర్టిఫికెట్ కోసం రైతు వద్ద రూ.16వేలు డిమాండ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తన కుమారుడి బర్త్ సర్టిఫికెట్ కోసం వచ్చిన రావెళ్ల వెంకటేశ్వర్లు అనే రైతు వద్ద సోమవారం మండలంలోని దేపూరు గ్రామ విఆర్ఓ మాల్యాద్రి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎసిబి డిఎస్పి జిఆర్ఆర్ మోహన్ ఇతర అధికారుల వివరాలు మేరకు.. ఆత్మకూరు మండలం దేపూరు గ్రామానికి చెందిన రైతు రావెళ్ల వెంకటేశ్వర్లు తన కుమారుడి జనన సర్టిఫికెట్ కోసం గత నెల రోజుల క్రితం గ్రామ విఆర్ఓ మాల్యాద్రి సంప్రదించాడు. సర్టిఫికెట్ ఇచ్చేందుకు సాధారణంగా ఉండే కాల పరిమిత కంటే ఎక్కువవడంతో తొలుత విఆర్ఓ, తహశీల్దార్ల నివేదిక ప్రకారం ఆర్డిఓ కార్యాలయంలో జారీ చేయాల్సి ఉంది. దాంతో విఆర్ఓ మాల్యాద్రి నివేదిక ఇవ్వాలంటే లంచం ఇవ్వాలని రైతును డిమాండ్ చేశారని తెలిపారు. ఇటీవల జగనన్నకు చెబుదాం రా కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైన 1440181169 నెంబర్కు సమాచారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో బాధిత రైతు రావెళ్ల వెంకటేశ్వర్లు ఈ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం తెలిపాడు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎసిబి డిఎస్పి ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం సాయంత్రం రైతు విఆర్ఓ మాల్యాద్రికి ఎల్లార్పల్లి కెనరా బ్యాంకు మిద్దె కింద డిమాండ్ చేసిన రూ.16వేలు అడగ్గా తొలి విడతగా రూ.10 వేలు ఇస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్గా దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన విఆర్ఓ వద్ద స్టేట్మెంట్ నమోదు చేశారు. ఈ రాత్రికి నెల్లూరులో ఉన్నత అధికారుల ఎదుట హాజరపరిచి రిమాండ్కు పంపనున్నట్లు డిఎస్పి తెలిపారు. ఏసీబీసీలు ఆంజనేయ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికలోడుతో తిరుగుతున్న నలంద స్కూల్ బస్

- చర్యలు తీసుకోవాలని ఆర్టిఓకు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు

ప్రజాశక్తి-కావలిరూరల్

కావలి పట్టణంలోని ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం పరిమితికి మించి బస్సులలో విద్యార్థులను ఎక్కించడాన్ని ఖండిస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్టిఒ సుధాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ అధ్యక్షులు అజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం బస్సుల్లో సుమారు 60 నుండి 70 మంది వరకు విద్యార్థులను ఎక్కించుకొని వస్తున్నారని తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎక్కువమంది విద్యార్థులను ఎక్కిస్తున్నందు వల్ల ఒక సీటుకి ఐదు నుండి ఆరు మంది విద్యార్థులు కూర్చుంటున్నారని కొంతమంది విద్యార్థులు నిలబడుతున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు పలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఉదాహరణకు ఇటీవల నలంద స్కూల్ బస్సును ఎస్ఎఫ్ఐ నాయకులు రెండు సందర్భాలుగా పరిశీలించగా ఆ బస్సులో సుమారు 70 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఇలా ఎక్కువ మంది విద్యార్థులను బస్సులో తీసుకొని రావడం చట్ట విరుద్ధమైనప్పటికీ స్కూల్ యాజమాన్యం అలాగే వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలోనూ ఇలాగే వ్యవహరించడంతో స్కూల్ బస్సులకు ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. స్కూల్ బస్సులో 30 నుండి 35 మంది విద్యార్థులను ఎక్కించుకోవాల్సి ఉండగా పరిమితని మించి విద్యార్థులను తీసుకొని వస్తున్నప్పటికీ ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసి కూడా తెలియనట్లు ఉంటున్నారని దీని ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక లోడుతో తిరుగుతున్న స్కూల్ బస్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉదయ్, నవీన్కుమార్, అనిఫ్, సాయి, రాకేష్ పాల్గొన్నారు.

డాక్టర్ ఎం.వి.సుబ్బారెడ్డి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డాక్టర్ ఎం.వి.సుబ్బారెడ్డి విధి నిర్వహణలో చేసిన సేవలు ఎనలేనివి అని డిసిహెచ్ రమేష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ఎం.వి.సుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిహెచ్ రమేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా ఆసుపత్రిలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. కరోనా సమయంలో మాస్క్ లేకుండా పేషంట్ల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడుగుతూ వైద్య సేవలు అందించిన ఏకైక వ్యక్తి డాక్టర్ ఎంవి సుబ్బారెడ్డిని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ శేషారత్నం, ఆర్ఎంఒ ఉషా సుందరి, నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, డాక్టర్ బాలాజీ, డాక్టర్ శర్వాణి, డాక్టర్ శాస్త్రీలు మాట్లాడుతూ డాక్టర్ సుబ్బారెడ్డి తమకు వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. కార్యక్రమానికి విశ్రాంతి డాక్టర్లు ప్రసాద్, కృష్ణమూర్తి, చెన్నయ్య మాజీ డిసిహెచ్ సుబ్బయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాల్లోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అందులో 100 ఏళ్ల అనంతరం రీసర్వే ప్రక్రియ చేపడుతుండడంతో గ్రామాల్లో అనేక మంది రైతులకు ఉపయోగంతో పాటు కొంతమందికి నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీటిన్నింటిని పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుని అధికారులకు తెలిపితే వారి సమస్యలనూ త్వరితగతిన పరిష్కరిస్తారని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలుపుతున్న రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించే విధంగా ప్రతి గడపకు వలంటీర్, విఆర్ఓ వెళ్లి సమస్యల జాబితాలను అందజేస్తే వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలను తెలుసుకుని జాబితాలను సిద్ధం చేసుకుంటే వాటిని ప్రతినెలా సమీక్ష సమావేశాల ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు. ఆగస్టు 10న రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద్ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలో చుక్కల భూముల పరిష్కారమైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సభకు చుక్కల భూముల సమస్యలు పరిష్కారమైన రైతులు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. గతంలో జరిగిన రెవెన్యూ సమస్యలను మంత్రి ధర్మాన దష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్లో ఆగస్టు 10న ఉదయం 10 గంటల నుంచి ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలలో చుక్కల భూముల సమస్యలు పరిష్కారమైన రైతులతో పట్టాల పంపిణీ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమావేశాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆత్మకూరు ఆర్డిఒ కరుణకుమారి, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మున్సిపల్ కార్మికులు పడుతున్న బాధలు, కష్టాలు, నిద్ర లేవగానే ప్రతి ఇంటి ముందు శుభ్రపరుస్తున్న కార్మికులకు సలాం చెప్తూ సోమవారం దేవాలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు, 13వ కౌన్సిలర్ పుట్ట లక్ష్మీకాంతమ్మ, కుమారుడు పుట్టా ప్రదీప్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. బుచ్చి నగర చైర్ పర్సన్ సుప్రజా మురళి, మున్సిపల్ నగర్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి, కామాక్షితాయి అమ్మవారు ఆశీస్సులు వారి కుటుంబంపై ఉండి, బుచ్చి నగరాన్ని, ఇంకా మరింత అభివృద్ధి చేయాలని ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టి ఉక్కు పాదం మోపుతున్నట్లు ఇఎస్ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సెబ్ పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నిర్వహించిన వేలంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంజాయి విక్రయించిన తాగిన అక్రమ రవాణాకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల గంజాయి అక్రమ రవాణాపై దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అనంతరం రెండు మోటార్ బైకులకు రూ.34 వేలు జమ అయినట్లు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై 14500 టోల్ ఫ్రీ నెంబర్కు ఎవరైనా ఫోన్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో కోవూరు సెబ్ సిఐలు నరహరి మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో ఓపెన్ క్లస్టర్ నిర్వహించగా 734 పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 728 బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. అధిక బరువుతో ఉన్న 06 పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు.

దళితులకు భూ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి దళిత, గిరిజనులకు భూ పంపిణీ చేయమని చెప్పడం నిజమా.. లేక అబద్ధమా.. అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి ప్రశ్నించారు. సోమవారం అల్లూరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ అల్లూరు మండలంలోని వివిధ గ్రామాలలో కర్ణాటకలో గ్రావెల్ ఎత్తినట్లుగా ప్రతి గ్రామాన్ని బళ్లారిలాగా చేస్తున్నారన్నారు. గ్రామాలలో అనేక వాడలలో ప్రభుత్వ భూమి ఉందని, ఆ ప్రభుత్వ భూమిలో అధికార పార్టీ నాయకులు ఇప్పటివరకు వందల ఎకరాల్ల గ్రావెల్ తవ్వుతూ, ప్రభుత్వ భూములను సర్వనాశనం చేస్తున్నారని తెలియజేశారు. అల్లూరు మండలం ఆములూరులోని 363 సర్వే నెంబర్లో 170 ఎకరాలు ఉండగా 80ఎకరాలలో గ్రావెల్ తవ్వుకున్నారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి అనుమతిలేనప్పటికీ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూముల్లోని గ్రావెల్ను టైల్స్ కంపెనీలకు అమ్ముకుంటూ కోట్లు గడిస్తున్నారని పేర్కొన్నారు. ఆములూరు, గ్రద్దగుంట, దగదర్తి మండలం కౌరగుంట, దామవరం, బోగోలు మండలంలోని గంగ తిప్ప, కావలి మండలం రుద్రకోట ఇంకా అనేక చోట్ల ఇప్పటికీ గ్రావెల్ తవ్వకాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. తద్వారా స్థానిక అధికార పార్టీ నాయకులు రూ.కోట్లు గడిస్తున్నారని భూములు సర్వనాశనం చేసి ఎందుకు పనికి రాకుండా వందల ఎకరాలు బీడుగా పోతున్నాయని తెలియజేశారు. అలాంటి భూములు నాశనం చేసి, పేదల నోళ్లు కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అల్లూరు మండలంలోని సింగపేటలో వందల ఎకరాల భూములు ఒక్కొక్కరు 50 ఎకరాలకు పైగా సాగుబడి చేసుకుంటున్నారని తెలియజేశారు. అక్రమంగా సాగుబడి చేసుకుంటున్న భూములు కూడా కావలి డివిజన్లో ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ఈ భూముల అక్రమాల విషయమై తహశీల్దార్లు చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. జగనన్న ఇటీవల ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని భూమిని సేకరించి పేద వర్గాలకు దళిత గిరిజనకు పంపిణీ చేయాలని, కావలి డివిజన్లో మండలాల్లో ప్రభుత్వ భూములు ఉంటే ఆ భూములు లేవని జిల్లా అధికారులు చెబుతున్నారని తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పి.ప్రసాదు, మురళి, విమల తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 138/2018

Between:
1) Dangeti Naga Vasundhara
2) Dangeti Venkata Mohana Rao ...Petitioners
AND
Theruvai Balaji and others ...Respondents

R-1: Theruvai Balaji, S/o. Venu Gopal, Hindu, aged 24 years, Driver of Hyundai Verna Car bearing No. AP 31 CJ 1818, R/o. Door No. 24-1-559/2, Chamindivari St., Nilagiri, Sangam Water Tank, Mulapeti, Dargamitta, Nellore - 524003, Nellore PJCJC. ...1st Respondent

పై నెంబరు పిటిషన్లో 1వ రెస్పాండెంటు ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **దీ. 29-8-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 1-8-2023

డి.ఎస్.ఎన్.మూర్తి
అడ్వకేట్, రాజమండ్రి

విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పాత బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సోమవారం విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కోరిన మేర పాఠశాలకు అవసరమైన క్రీడా సామాగ్రి, జెరాక్స్ మిషన్ను అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తమకు క్రీడా మైదానం లేదని క్రీడా మైదానాన్ని ఆధునికీకరిస్తామన్నారు. పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం వేళలో చెట్ల కింద వానకు ఎండకు దుమ్ముదులికి కూర్చువలసి వస్తుందని, మధ్యాహ్న భోజనం చేసేందుకు సరైన డైనింగ్ హాల్ లేకపోవడంతో డైనింగ్ హాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఐఐటిలో స్థానం పొందిన ఐదుగురు విద్యార్థులకు నగదు బహుమతి అందజేసి విద్యార్థులకు పలు సూచనలు చేశామన్నారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులు విద్యపై అశ్రద్ధ వహించవద్దని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వచ్చి పాఠశాలకు, ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పురపాలక పరిపాలనశాఖ – ఆత్మకూరు పురపాలక సంఘము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.337/A1/2019 తేది: 31-07-2023

బహిరంగ వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పురపాలక సంఘమునకు చెందిన ఈ క్రింది కనపరచిన వ్యాపార స్థలములలో స్వంతఖర్చులతో షాపును నిర్మించుకొని **తే01-07-2023ది** నుండి **తే30-06-2026ది** వరకు వ్యాపారమును నిర్వహించుకొనుటకు బహిరంగ వేలము ద్వారా లీజుకు మంజూరు చేయుటకు **తే07-08-2023ది ఉదయం 11 గం॥లకు** ఆత్మకూరు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తికలవారు ఆత్మకూరు పురపాలక సంఘము వారిచే రూపొందించబడిన వేలం షరతులు మరియు నియమ నిబంధనలు తెలుసుకొని వాటికి అనుగుణముగా వేలం నందు పాల్గొనవచ్చును. మిగతా వివరములు పురపాలక సంఘ కార్యాలయము పని చేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.సం.	వివరములు	కాల పరిమితి
1.	ఆది ఆంధ్ర స్కూల్ ఎదురుగా ఉన్న పాత పంచాయితీ షాప్ నెం:2	తేది: 01-07-2023 నుండి తేది: 30-06-2026 మూడు సంవత్సరముల వరకు

ముఖ్యగమనిక :- 1. వేలం జరుగు తేదిన ప్రభుత్వము వారు అనివార్య కారణముల వలన శెలవు దినముగా ప్రకటించినచో మరుసటి కార్యాలయము పనిచేయు దినమున బహిరంగ వేలం నిర్వహించబడును. 2. వేలంలను పాక్షికముగా గాని పూర్తిగా కాని వాయిదా వేయుటకు కమీషనరునకు అధికారము కలదు.

సం/- **కమీషనర్,** ఆత్మకూరు పురపాలక సంఘము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

CHANGE OF NAME

I, SHAIK SADIQ (Old Name) Resident of D.No.12-2-227, Rajendra Nagar, Near Mahalakshmi Temple, Kukkala Gunta, Nellore - 524001, SPSR Nellore dt, AP. Here by declare that I have Changed my name as **SYED SADHIK** (New Name) S/o SYED CHAN BASHA.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE :: NELLORE
G.O.P.No. 366 / 2023

Daddolu Ashok, S/o. **Sudhakaraiah,** Aged about 33 years, Hindu, R/o. Papireddypalem Village, Thotapalli Gudur Mandal, SPSR Nellore District. ... Petitioner
Vs
1. **Alapaka Sri Hari,** S/o **Ramanaiah,** Aged about 53 years, Hindu, R/o Papireddypalem, Thotapalli Gudur Mandal, SPSR Nellore District.
2. **Daddolu Kavya Sri,** D/o **D. Ashok,** Aged about 13 years, Hindu,
3. **Daddolu Mokshita,** D/o **D. Ashok,** Aged about 11 years, Hindu, 2 & 3 are minors rep. by their Grand father A. Sri Hari 1st Respondent, Herein. ... Respondents

జనరల్ నోటీసు

పై నెంబరు పిటిషనరు, 1వ రెస్పాండెంటు కస్టడీలో ఉన్న 2, 3 రెస్పాండెంట్లు అయిన **దద్దోలు కావ్య శ్రీ, దద్దోలు మోక్షిత** మైనర్లు అయినందున, 1వ రెస్పాండెంట్ నుండి 2, 3 రెస్పాండెంట్లు ను పిటిషనర్ కస్టడీకి పంపమని మరియు మైనర్లకు గార్డియన్గా నియమించమని కోరుతూ పై పిటిషనర్ పైతెలిపిన కోర్టులో **G.O.P.No.366/2023** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్పై ఎవ్వరి కైననూ ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తే14-08-2023ది న ఉదయం 10:30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షేక్.నన్నేసాహెబ్, బి.కాం., బి.ఎల్.,
షేక్.రియాజ్బాషా, బి.ఎఎల్., బి.ఎల్.,
షేక్.ఖలీల్ బాషా, ఎం.ఎ., బి.ఎల్.,
కె.రాజేష్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.